# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | FEBRUARY 2023 | NO. 03


## పరిశుద్ధ గ్రంథము

దయతో ఈ వాక్యభాగమును
కంఠస్థము చేయండి
దేవుని స్తుతించుడి!

- సామెతలు 3 : 26-35

26. యెహోవా నీకు ఆధారమగును
నీ కాలు చిక్కబడకుండునట్లు ఆయన నిన్ను
కాపాడును

27. మేలు చేయుట నీ చేతనైనప్పుడు
దాని పొందదగినవారికి చేయకుండ వెనుకతియ్యకుము.

28. ద్రవ్యము నీ యొద్ద నుండగా
రేపు ఇచ్చెదను పోయి రమ్మని నీ పొరుగువానితో అనవద్దు.

29. నీ పొరుగువాడు నీ యొద్ద నిర్భయముగా నివసించునప్పుడు
వానికి అపకారము కల్పింపవద్దు.

30. నీకు హాని చేయనివానితో నిర్నిమిత్తముగా
జగడమాడవద్దు

31. బలాత్కారము చేయువాని చూచి మత్సరపడకుము
వాడు చేయు క్రియలను ఏ మాత్రమును చేయ గోరవద్దు

32. కుటిలవర్తనుడు యెహోవాకు అసహ్యుడు
యథార్థవంతులకు ఆయన తోడుగా నుండును.

33. భక్తిహీనుల యింటిమీదికి యెహోవా శాపము
వచ్చును నీతిమంతుల నివాసస్థలమును ఆయన
ఆశీర్వదించును.

34. అపహాసకులను ఆయన అపహసించును
దీనులయెడల ఆయన దయ చూపును

35. జ్ఞానులు ఘనతను స్వతంత్రించుకొందురు
బుద్ధిహీనులు అవమానభరితులగుదురు.

# గొప్ప మర్మము!

# THE GREAT MYSTERY!

(ప్రధాన సంఘమునకు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇవ్వబడిన వర్తమానము )

ఈ మర్మము గొప్పది, అయితే నేను క్రీస్తును గూర్చియు సంఘమును గూర్చియు చెప్పుచున్నాను ( ఎఫెసీ....5 : 32).

పరలోకపు అధికారమును భూమిమీద ఉపయోగించుటకు ఆధారము దేవుని సంఘమే. విశ్వాసుల సహవాసమే సంఘము. అపొస్తలుల కార్యములు మొదటి 10 అధ్యాయముల ప్రకారము, యేసుక్రీస్తుతో కూడ ఉండి ఆయనతో నివసించి మరియు ఆయన ప్రేమను రుచి చూచిన వారికి శిష్యులు అనే పేరు ఇవ్వబడినది. ఆదిమ శిష్యులు క్రైస్తవులని పిలువబడ్డారు (అపొస్తలుల..... 11 : 26). కడమవారిలో ఎవడును వారితో కలిసికొనుటకు తెగింపలేదు (అపొస్తలుల..... 5 : 13).

నమ్మదగిన క్రైస్తవులు అబద్ధమును చెప్పరు, ఇతరులను మోసపుచ్చరు మరియు ద్రోహులు కారు. వారు దేవునియందు భయభక్తులు కలిగి జీవిస్తారు. కొందరు మిమ్ములను అప్పగించి నట్లయితే, దాని అర్థము వారు దేవుని పిల్లలు కారు. మీరు దేవుని పిల్లలతో మనస్సు తెరచి మాట్లాడగలరు. యేసుక్రీస్తు మాదిరిని అనుస రించువారు మరియు ఆయన అడుగుజాడలను అనుసరించువారు దేవుని పిల్లలు. యేసుక్రీస్తును అనుసరించువారు అన్ని పరిస్థితులలో ఆయనను ప్రతిబింబింపజేస్తారు, పరిస్థితులకు లోనైనప్పుడు వారు యేసుక్రీస్తును తృణీక రించరు లేక వారి స్వంత ప్రయోజనమునకై దేవుని పరిచర్యను దుర్వినియోగము చేయరు.




## ప్రతిధ్వనించు పిలుపు

**యూట్యూబ్ క్రిస్టియన్ ఛానెల్!**
5 నిమిషముల వర్తమానము!!

**ఇంగ్లీషు మరియు హిందీ**
ప్రతిదినము-
తెల్లవారుజామున 5 గంటలకు.

**తమిళ్ మరియు తెలుగు**
సోమవారము నుండి శనివారము వరకు
ఉదయము 5 గంటలకు
తమిళ్ ఆదివారపు కార్యక్రమము -
ఉదయము 8 : 30 నిమిషములకు

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించుటకు మీరు అవకాశమును పొందుకుంటారు!
మళయాళమ్ వర్తమానములు ప్రతిపాదన మరియు ప్రార్థనల క్రింద ఉన్నాయి!! దయచేసి ప్రార్థించుము.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*



REACHING NATIONS



.... ఇదిగో తలుపు నీ యెదుట తీసియుంచి యున్నాను, దానిని ఎవడును వేయనేరడు. - ప్రకటన గ్రంథము 3 : 8.

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో మేము మీకు శుభములు తెలియజేయుచున్నాము.

మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక ద్వార సువార్తను ప్రకటించుట మరియు మా యూట్యూబ్ ఛానెల్ ద్వార వర్తమానములు అను మొదలగువాటి ద్వార మేము ప్రయత్నించుచున్న కారణమున మేము పొందుచున్న ఆశీర్వాదములను బట్టి దేవునికి స్తుతులు చెల్లించుచున్నాము. ప్రియమైన దేవుని పిల్లలైన పాస్టర్ అలెక్స్ సాంసోన్ శ్యామ్, పాస్టర్ చిన్నయ్య, సహోదర మరియు సహోదరీమణులు ధానమ్ చిన్నయ్య, మగ్ధలేనే మరియ, యన్. ప్రకాశమ్, క్రిస్టిన జబ కుమారి చిన్నయ్య, బి. శరన్, పాస్టర్ విధ్యాధర్, అబ్రాహాము, సలోమి అబ్రాహాము, గీత గురుస్వామి, డైసి రాణి, సొలొమోను రాబర్ట్, జాషువా రాబర్ట్, ఎడ్మండ్ థామస్ మొదలగువారు నాతో కలసి యూట్యూబ్ ఛానెల్ పరిచర్యలో పనిచేయుచున్నారు వీరందరిని బట్టి దేవుని స్తుతించుచున్నాను.

భయంకరమైన పాప స్వభావము మరియు శాపపు సంకెళ్లనుండి కొంతమంది ప్రజలను విడిపించుటకు మేము ప్రయత్నించుచున్నాము. మేము మీ ప్రార్థనా సహకారమును ఎంతగానో అక్కఱ కలిగియున్నాము. పరిచర్య మార్గము చాలా కష్టమైనది. వానిని ఎదిరించుటకు మా సామర్థ్యమును అణిచివేసే విధముగా సాతాను మాకు వ్యతిరేకముగా పనిచేయుచున్నాడు. మా ప్రియమైన ప్రభువే మమ్ములను కప్పుచు మరియు కాపాడుచు ఉన్నాడు.

మేము మీ కష్టములను మరియు సమస్యలను అర్థము చేసుకొందుము మరియు మీ కొరకు ప్రార్థించుచున్నాము.

దేవుని చిత్తమైతే, మా నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క గ్రాడ్యుయేషన్ కార్యక్రమము జూన్ నెలలో నిర్వహించబడుతుంది. 2023 మరియు 2024వ అకాడమిక్ సంవత్సరమునకు గాను దేవుని పరిచర్య కొరకు పిలువబడిన విద్యార్థులు మాకు కావాలి. దయచేసి ఈ విషయమై ప్రార్థించండి. దయచేసి అటువంటి విద్యార్థులను పరిచయము చేయండి. ఈలోక పరమైన ప్రయోజనముల గురించి ఎంత మాత్రము ఆలోచించక, సువార్త వ్యాప్తి కొరకై మేము కష్టపడి పనిచేయుచున్నాము. దయచేసి మా తమిళ్ మరియు హిందీ బైబిల్ కళాశాలల కొరకు మరియు మా పలురకములైన పరిచర్యలకొరకు భారముతో ప్రార్థన చేయండి.

మేము మీ కొరకు ప్రార్థించుచున్నాము. దేవుని కృప మీకు తోడైయుండునుగాక. ఆమేన్.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

CHIEF EDITOR
Angeline Selvakumari Henry, M.A., M.Ed.
MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
ADMINISTRATION
Bro. N. Prakasam, M.A., General Manager
EDITORIAL BOARD
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858
CORE LEADERS
Bro. K. Puratchivendan
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah
E.mail ID
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

ప్రపంచములోని గొప్ప మర్మములలో ఒకటి ఏదనగా దేవుని సంఘమునకు, అనగా దేవుని పిల్లలకు మరియు ఆయనకు మధ్య ఉన్న సహవాస బంధము. ప్రభువైన యేసుక్రీస్తు ఈ మర్మమును వరలోకమునుండి తన విశ్వాసులకు సంఘముద్వార తెలియ జేయుచున్నాడు. దేవుని వాక్యమూలముగా జన్మించినవారు ఆయన పిల్లలు. ప్రజలు పేద లేక ధనిక పరిస్థితులనుండి వచ్చినవారు కావచ్చును, లేక కన్నీటి లోయల ద్వార వెళ్ళ ప్రజలు కావచ్చును. వారి జీవితములలో నిరీక్షణ కోల్పోయిన ప్రజలుగా కూడ ఉండే అవకాశము ఉన్నది, లేక ఇతరుల చేత విడువబడినవారు లేక ఎంతమాత్రము ఉపయోగము లేనివారు కూడ కావచ్చును. అయితే యేసుక్రీస్తు యందు విశ్వాసముంచువారు యేసుక్రీస్తు మూలముగా జన్మించినవారు (యోహాను 1 : 13).

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Media Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

ఈ లోకములో విజయవంతమైన జీవితము జీవించుట మనిషికి కావలసిన సత్యము లన్నియు సంఘము మరియు యేసుక్రీస్తు మధ్య ఉన్నరహస్య సంబంధములో దాచబడి యున్నవి. అయితే మనుష్యులు దీనిని ఎరుగక, వారి జీవితములలో అభివృద్ధిని సాధించుటకు మరియు సంతోషమును, సమాధానమును పొందుకొనుట కొరకు ఇతర మార్గములను కనుగొనుటకు ప్రయత్నించు చున్నారు. బైబిలులో చాల మర్మములు ఉన్నప్పటికీ, మనము సంఘమునకు మరియు యేసుక్రీస్తుకు మధ్య ఉన్న సంబంధము యొక్క గొప్ప మర్మమును ఉపయోగించుకొన్నప్పుడు మన జీవితములో మార్పులు చోటుచేసుకుంటాయి మరియు మనము లేవనెత్తబడతాము.

లోక రక్షకుడైన యేసుక్రీస్తు మరియు ఆయన సంఘమును గురించిన వాస్తవములు కాలము లేక సంస్కృతి లేక పరిస్థితులు మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానముచేత మార్పు చెందవు. కొంత మంది క్రైస్తవ్యము ఉపయోగము లేదని ఆలోచించుదురు లేక క్రైస్తవ్యమును అంగీకరించకూడదు అని ఆలోచించుదురు ఏలయనగా వారు యేసు క్రీస్తును గురించి తప్పుడు సమాచారమును పొందుకున్నారు లేక ఆయనను గురించి సంపూర్ణ జ్ఞానము లేక. అయితే ఈ అభిప్రాయము సంపూర్ణముగా సరియైనది కాదు. యేసుక్రీస్తును అనుసరించుచున్న కారణముచేత విడిచిపెట్టబడినవారు ఎవరైనా ఉన్నారా? ఎవరైనా పేదలయ్యారా? ఏ విధముచేతనైనను ఎవరైనను ఇతరులకు ఇబ్బందిని కలుగజేశారా? ఈ ప్రశ్నలకు అవును అని ఎవరు చెప్పలేరు. నేను చిన్నవాడనైయుంటిని ఇప్పుడు ముసలి వాడనై యున్నాను అయినను నీతిమంతులు విడువబడుట నేను చూచియుండలేదు... (కీర్తనలు 37:25). యేసుక్రీస్తును అనుసరించుచున్న వారిలో ఒకరైనను ఆహారము కొరకు అటు ఇటు తిరుగడమును మనము చూడము.

యేసుక్రీస్తు జననము మరియు నూతన సంవత్సరము క్రైస్తవులచేత మాత్రమే కాదు, గాని అన్ని దేశాల ప్రజల చేత మరియు అన్ని విశ్వాసముల ప్రజలచేత జరుపుకొన బడుతుంది. జనవరి నెలలో మొదటి తేదిన, ప్రత్యేక ఉత్సవములు మరియు ఆరాధన దేవాలయములలో మరియు అన్ని విశ్వాసముల ఆరాధన స్థలములలో జరుగును, ఎందుకు? సత్యము ఎల్లప్పుడు సత్యముగానే ఉంటుంది. ఒకరు దానిని తృణీకరించలేరు లేక శాశ్వత కాలము సత్యమును దాచిపెట్టలేరు. యేసుక్రీస్తు జననమే ప్రపంచ చరిత్రను క్రీస్తు పూర్వము మరియు క్రీస్తు శకమని విభజించినది. ఏలయనగా లోకము తప్పిపోయినది, ఈ లోకమును సృజించిన ప్రభువు యేసుక్రీస్తు అను మానవ రూపమును ధరించుకొని తన జననము, మరణము మరియు పునరుత్థానముల చేత తన గొప్ప ప్రేమను చూపించాడు (రోమా 5:8). చనిపోయి సమాధిచేయబడి ఉన్న ప్రజల సమాధులు తెరవబడలేదు గాని యేసుక్రీస్తు యొక్క సమాధి మాత్రమే తెరవబడియున్నది, ఎందుకు? ఆయన మరణము జయించి మృతులలోనుండి లేచిన ప్రభువు మరియు రక్షకుడు! యేసుక్రీస్తు యొక్క సంఘమును ఎవరైనా ద్వేషించవచ్చును మరియు సంఘమును హింసించుటకు ప్రయత్నించ వచ్చును. అయితే దేవుని సంఘము మానవుల స్వాధీనము క్రింద లేదు. అది దేవుని స్వాధీనము క్రింద ఉండి కార్యమును కొనసాగిస్తున్నది.

సృష్టి ప్రారంభమునుండి, దేవుని పిల్లల సహవాసము భయంకరమైన శ్రమలు మరియు వ్యతిరేకతలను అనుభవించినది. అయితే దేవుని రాజ్య విస్తరణను ఎవరు కూడ అదుపులో ఉంచలేరు. చరిత్రలో, దేవుని సంఘములను స్వాధీనములో ఉంచుకొనుటకు ప్రయత్నించిన దేశములు మరియు అధికారములను గురించి మనము చదువుకుంటాము, అయితే అవి గుర్తింపులేకుండ నలుగగొట్టబడినట్లుగా మనము చూస్తాము. కాబట్టి, మనము జ్ఞానముతో సువార్తను ప్రకటించాలి. దేవుని మహిమను ఎరుగనివారు దేవుని గురించి జ్ఞానమును పొందుకొందురు మరియు సమాధానమును పొందుకొందురు. నేడు కూడ ప్రపంచములోని అనేక దేశాలలో ఉన్న సంఘములలోనికి నూతన వ్యక్తులు ప్రవేశించు చున్నారు. లెక్కలేనన్ని సంఘములు ప్రతిరోజు స్థాపించబడుచున్నాయి.

## 1. నేను నా సంఘమును కట్టుదును!

యేసుక్రీస్తువారు కైసరయ ఫిలిప్పీ అనే ప్రాంతమునకు వచ్చినప్పుడు, ఆయన తన శిష్యులను ఈ విధముగా అడిగాడు మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొను చున్నారు? అప్పుడు వారు- కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి.

అందుకాయన- మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు- నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు- సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే కాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోకద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను (మత్తయి 16 : 13-18).

ఇక్కడ మన ప్రభువు తనను గురించి ఇతర ప్రజలు ఏమనుకొనుచున్నారని సీమోనును అడుగుచున్నాడు. ప్రజలు తనను గురించి ఏమనుకొనుచున్నారో తెలుసుకొనాలనే ఆలోచన యేసుక్రీస్తు కూడ కలిగియుండెను. దీని నుండి ప్రతి ఆత్మసంబంధమైన నాయకుడు నేర్చుకొన వలసినది ఏమనగా తనను గురించి ప్రజలు ఏమనుకొనుచున్నారు. నా గురించి ఇతరులు ఏమనుకొనుచున్నారు అను దాని విషయములో నేను పట్టించుకోను నేను నా మనస్సాక్షి ప్రకారముగా నడుచుకొనుచున్నానని ఒకరు చెప్పకూడదు. ఇతరులు తనను గురించి ఏమనుకొనుచున్నారని యేసుక్రీస్తు పేతురును అడిగినప్పుడు, సీమోను ఈ విధముగా జవాబును చెప్పాడు, నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. ఇక్కడ పేతురు తనకు బయలుపరచబడిన దానిచేత మాటలాడు చున్నాడు. యేసుక్రీస్తు సెలవిచ్చినదేమనగా, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలుపర చలేదు. నేడు ప్రజలు క్రైస్తవులను బుద్ధి హీనులుగా, జ్ఞానములేనివారిగా, బుద్ధి లేనివారిగా పరిగణించుచున్నారు మరియు క్రైస్తవ మతమును వ్యాపింపజేయుచు మనుష్యులను మార్పు చేయువారిగా చూచుచున్నారు. వ్యక్తి యేసు క్రీస్తును తన స్వరక్షకునిగా అంగీకరించి నట్లయితే, ఆ వ్యక్తికి దానిని నరులు బయలుపరచలేదు గాని దేవుడే బయలుపరచాడు. యేసుక్రీస్తును మన రక్షకుడిగా అంగీకరించిన మనలోని ప్రతి ఒక్కరు ప్రభువునుండి ప్రత్యక్షతను పొందుకున్నవారము. దేవుని నుండి ప్రత్యక్షతను అనుభవించిన ప్రతి ఒక్కరు పాత జీవితములతో సంబంధములేకుండ పరలోకములోని ప్రభువు నకు సంబంధించినవారు.

ప్రభువు మీతో మాట్లాడలేదు లేక మీరు ప్రభువు యొక్క స్వరమును వినలేదు లేక ప్రభువుతో మీకు సహవాసము లేదు అని మీరు చెప్పకూడదు. ఏలయనగా ప్రభువు సీమోను పేతురుతో ఈ విధముగా సెలవిచ్చాడు.... పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనెకాని నరులు నీకు బయలుపరచలేదు. కాబట్టి నీవు యేసుక్రీస్తును నీ రక్షకుడిగా అంగీకరించావు.

యేసుక్రీస్తు నిజమైన దేవుడు, దేవతలకు దేవుడు మరియు ఈ లోకములో ఉన్నతమైనవాడు. ఇది దైవ ప్రత్యక్షత. బలవంతము చేత ఒకడు యేసుక్రీస్తును అంగీకరించలేడు లేక ప్రభువు ప్రత్యక్షత లేకుండ ఇతరుల ప్రయత్నము చేత అంగీకరించలేడు. కాబట్టి, పరలోక ప్రత్యక్షతను ఎవరైతే పొందుకొన్నారో వారు ఈ లోకము నుండి వేరై ప్రత్యేకమైన జీవితమును జీవించవలసిన వారైయున్నారు.

ప్రజలు అనేక విధములుగా వారి జీవితములో అభివృద్ధి చెందుటకు ప్రయత్నించుచున్నారు, అయితే బైబిల్ బోధించునది ఏమనగా దేవుని పిల్లలు లేక ఆయన ప్రత్యక్షతను అనుభవించినవారు మాత్రమే జీవితములో అభివృద్ధి చెందుదురు ఏలయనగా వారు ఆయన బోధించిన ప్రకారముగానే నడుచుకొందురు.

## 2. నా సంఘము!

ఈ లోకములో ఎవరైనా ఏ పనినైన చేయగలరు. అయితే సంఘమును కట్టు పని ప్రభువు యొక్క చేతులలో నిలిచియున్నది. మత్తయి 16 : 18 సెలవిచ్చునదేమనగా, నేను నా సంఘమును కట్టుదును. పేతురు లేక పౌలు సంఘమును కట్టుదురు అని ఆయన చెప్పలేదు. పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు.

దేవుని పిల్లల సంఘమే దేవుని సంఘము. సంఘమంటే కేవలము భవనము కాదు. సంఘములో కార్యక్రమము ఉన్నది అని నేను చెప్పుచున్నప్పుడు నేను భవనమును గురించి మాట్లాడుటలేదు. అది దేవుని పిల్లలు కూడుకొను స్థలమును సూచించుచున్నది. దేవుడే తన సంఘమును కట్టును. సంఘముగా ఎవరైతే కూడుకున్నారో వారే దేవుని సంఘము. ప్రభువు దేవుని ప్రజలైన మిమ్ములను కట్టును. పాతాళలోక ద్వారములు నిన్ను జయించలేవని దేవుడు వాగ్దానము చేయుచున్నాడు. మనము దానిని అంగీకరించినప్పుడు, మీరు మీ జీవితములో సంఘమునకు ప్రాధాన్యతను ఇస్తారు. ఆయనే మనలను కట్టును మరియు అభివృద్ధిపరచునని ప్రభువు చెప్పుచున్నాడు. పాతాళలోక ద్వారములు మనలను జయించనేరవు. ప్రభువు తన చేతులలో ఈ నిశ్చయతలను కలిగియున్నాడు. ప్రభువు మీ కష్టములను మరియు సమస్యలను చూచి తన సంఘమైన మిమ్ములను కట్టును. వ్యాధులు, ఇబ్బందులు, ఋణములు, దారిద్ర్యము, సాతాను నుండి ఇబ్బందులు మీ యెదుట నిలువనేరవు ఏలయనగా మీరు ఆయన సంఘమైయున్నారు. నరులు ఆయన దేవుడని బయలుపరచలేదు గాని పరలోకము దానిని బయలువరచినది. దేవుని సంఘములలో కూడుకొనువారందరు ఎన్నటికిని మరువబడరు.

దేవుడు బండమీద తమ ఇల్లులు కట్టుకొనువారితో పోల్చాడు. ఒక మనుష్యుడు తన ఇంటిని ఇసుకమీద కట్టాడు. తుపాను సంబవించినది. అధిక వర్షము పడినది, నీరు ప్రవహించడము చేత ఇల్లు నాశనము చేయబడుతుంది. అయితే మరొకరు తన ఇంటిని రాతిమీద కట్టాడు. అక్కడ కూడ గాలి విసరెను, తుపాను  ఆ ఇంటి మీద కొట్టెను గనుక నీరు ప్రవహించెను అయినను ఇల్లు స్థిరముగా ఉన్నది. కష్టములు లేక ఓటములు అను మొదలగునవి ఏమి సంభవించినను అతడు స్థిరముగా నిలుచును. ఆయన నిన్ను కట్టును ఏలయనగా మీరు ఆయన సంఘమై యున్నారు. పాతాళలోక ద్వారములు నీకు వ్యతిరేకముగా నిలువనేరవు. ప్రభువు నిన్ను తన ఇంటిని రాతిమీద కట్టుకొనిన బుద్ధిమంతునితో పోల్చునని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

మనము దేవుని సంఘములో ఉన్నప్పుడే మనము సఫలులము ఆవుతాము. ఇందుకోసమే బైబిల్ సెలవిచ్చునదేమనగా కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక (హెబ్రీ.. 10 : 25) అనేకులకు, దేవుని సంఘముగా కూడుకొనుట అనేది చాలా కష్టము- సంఘము చాలా దూరముగా ఉన్నది, వారు అలసిపోయారు, ప్రయాణ సౌకర్యములు లేవు అను మొదలగు సాకులు చెప్పుదురు. కాబట్టి ఈ ప్రజలు దేవుని సంఘమునకు వెళ్లు ప్రత్యేక హక్కును కోల్పోవుదురు, ఆరాధించుట మరియు దేవుని ఆశీర్వాదమును పోగొట్టుకొందురు. దేవుని సంఘము మరియు యేసుక్రీస్తు మధ్య ఉన్న సంబంధము గొప్ప మర్మమైయున్నది. మీరు సంఘములో ఉన్నట్లయితే లోకములో ఉన్నది ఏదియు మిమ్ములను జయించదు. మీరు జయమును పొందుకొందురు.

దేవుని సంఘములోని సభ్యులు-ఆయన సంఘములో పాలుపంపులు పంచుకొను పరిశుద్ధులు-యేసుక్రీస్తును తమ స్వరక్షకునిగా అంగీకరించువారు ఉన్నత తరగతికి చెందినవారు. వారి నాశనము చేయు శక్తి భూమిమీద దేనికిని లేదు. మీ జీవితములోని ఓటములన్నియు మీకు విజయముగా మారును.

...... తరువాయి భాగము 6వ పేజిలో


# नहेम्याह बाइबल कॉलेज
## रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यमः हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल

डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल

योग्यता 10 वी या अधिक

जल्दी करें!

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఫిబ్రవరి 19 2023 నుండి మార్చి 18 2023 వరకు

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

ఫిబ్రవరి 19 : మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను దేవుడు సమస్త విధములైన కీడులనుండి కాపాడుచున్నందుకు ఆయనను స్తుతించుడి.

ఫిబ్రవరి 20 : మా సంఘము యొక్క అన్ని కార్యక్రమములలో ఆసక్తితో యౌవనస్థులు పాలుపంపులు పొందుకొనునట్లు దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

ఫిబ్రవరి 21 : మా ప్రార్థన భాగస్వాములు, చందా భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల ఆయన కృపను బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 22 : మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ ద్వార వర్తమానములను ప్రచురము చేయుటకు మాకు సహకరిస్తున్న ఆశ్చర్యకరమైన మీడియా టీమ్‌ను బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 23 : మా యూట్యూబ్ ప్రసారముల కొరకు కావలసిన ప్రత్యేక కెమెరాతో దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

ఫిబ్రవరి 24 : పలురకములైన పరిచర్యల ద్వార సువార్త ప్రకటించబడు విషయములో మా సీనియర్ పాస్టర్ కలిగియున్న సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 25 : మా ప్రతిధ్వనించు పిలుపు ఉద్యోగస్థులను మరియు వారి కుటుంబములను మంచి ఆరోగ్యము మరియు దైవిక కాపుదలతో కాపాడుచున్నందుకు ఆయనను స్తుతించుడి.

ఫిబ్రవరి 26 : మా భాగస్వాముల యొక్క ఆర్థిక మరియు నీతి సహకారముతో మమ్ములను ఆయన ఆశీర్వదించుచున్నందుకు దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 27 : అనేక భాషలు మాట్లాడే సువార్త అందని ప్రజలను ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ మరియు మా మీడియా పరిచర్య ద్వార ఆశీర్వదించుచున్నందుకు దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 28 : మా 2023వ క్యాలెండర్ మరియు వాగ్దాన కార్డులను ముద్రించి పంపు పనిని పూర్తి చేసుకోవటానికి కృప చూపుచున్న దేవుని స్తుతించుడి.

మార్చి 01 : క్రమమైన పద్ధతిలో సంఘ పరిచర్య జరుగునట్లు దేవుడు ఆశీర్వదించుచున్నందుకు ఆయనను స్తుతించుడి.

మార్చి 02 : మా రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థులకు సంగీత తరగతులను అందిస్తున్నందును బట్టి దేవుని స్తుతించుడి.

మార్చి 03 : రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో జరిగిన మా ప్రత్యేక క్రిస్టమస్ కార్యక్రమములను బట్టి దేవుని స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

మార్చి 04 : మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకు గాను అర్హత కలిగిన విద్యార్థుల ప్రవేశము కొరకు ప్రార్థించుము.

మార్చి 05 : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకుగాను నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు ప్రార్థించుము.

మార్చి 06 : మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త విధములైన కీడులనుండి తప్పించి క్షేమముగా ఉంచులాగున ప్రార్థించుము.

మార్చి 07 : నూతన రకమునకు చెందిన కోవిడ్ నుండి ప్రపంచ దేశములు దేవుని నుండి కాపుదలను పొందుకొనునట్లు ప్రార్థించుము.

మార్చి 08 : మా సాంకేతిక పనివారు అనగా ముద్రణాయంత్ర ఆపరేటర్లు, వాహన డ్రైవర్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు అను మొదలగు పనివారి కొరకు ప్రార్థించుము.

మార్చి 09 : పిల్లలు మరియు దేశ యౌవనస్థులు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించులాగున ప్రార్థించండి.

మార్చి 10 : సువార్తను ఎటువంటి మార్పు లేకుండ ప్రకటించునట్లు క్రైస్తవ ప్రసంగీకుల కొరకు ప్రార్థించుము.

మార్చి 11 : చెరసాలలో పరిచర్య చేయుచున్న దేవుని సేవకుల కొరకు ప్రార్థించుము.

మార్చి 12 : ప్రపంచములోని పిల్లలు మరియు యౌవనస్థులు ఆన్‌లైన్ ఆటలకు బానిసలు కాకుండ ఉండునట్లు వారి కొరకు ప్రార్థించుము.

మార్చి 13 : మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌లో అధనపు భాషలలో పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి వర్తమానములు ప్రసారము చేయబడునట్లు ప్రార్థించుము.

మార్చి 14 : బోధించుట మరియు అనువాదము అను పరిచర్యలలో పాలుపంపులు పొందుకొన్న మా సహకారులను బట్టి ప్రార్థించుము.

మార్చి 15 : మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులను బట్టి దేవుని ప్రార్థించుడి.

మార్చి 16 : మా సీనియర్ పాస్టర్ తన జీవిత చరిత్రను వ్రాయు విషయములో సఫలత సాధించునట్లు ప్రార్థించుము.

మార్చి 17 : ఇశ్రాయేలు సమాధానము కొరకు ప్రార్థించడి మరియు రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య సమాధానము కొరకు ప్రార్థించండి

మార్చి 18 : వృద్ధాశ్రమములో ఉన్న వృద్ధుల గురించి ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము..

పరలోకపు అధికారమును భూమిమీద అమలు చేయుటకు ఆధారము ఒక సంఘము మాత్రమే. ఈ సంఘముల ద్వారానే దేవుడు దేశములను ఆశీర్వదించుచున్నాడు.

మనము ఈ విషయమును ప్రజలకు చెప్పినప్పుడు దానిని అర్థము చేసుకొనుటకు వారు కష్టపడుచున్నారు. క్రైస్తవ్యమును అనుసరించుచున్నవారు తక్కువ ప్రత్యేకమైన హక్కులు కలిగినవారు మరియు కష్టములలో ఉన్నటు వంటివారు. మీరు ఈ విధముగా అడుగవచ్చును, ఈ ప్రజలు దేవునిచేత ఏర్పరచబడ్డారా? జవాబు ఏమనగా అవును. ఏలయనగా ఇది సత్యము. ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించినవారు, ఈ లోకమునకు సంబంధించినవారు కారు. పరలోకము వారిని కాపాడుతుంది.

## 3. సంఘములో నాటబడినవారు అభివృద్ధి చెందుదురు!

యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్ధిల్లుదురు (కీర్తనలు 92 : 13)

మనము కృత్రిమసంబంధమైన మొక్కను తీసివేసి మరల దానిని నాటగలము. దానికి నీరు పోయవలసిన అవసరము లేదు. యెహోవా మందిరములో నాటబడినవారు ఈ కృత్రిమ మొక్కవలె తాత్కాలికముగా నాటబడినవారు కారు. సహజసంబంధమైన మొక్క మట్టిలో నాటబడి నీరు పోయబడుతుంది. మొక్కవలె ఎవరి జీవితములు ఉంటాయో వారు ఫలములను ఇస్తారు, దేవుని సంఘములో వర్ధిల్లుదురు. ఈ మొక్కవలె ఉన్న ప్రజలు మాత్రమే వారి జీవితములలో వర్ధిల్లుదురు.

దేవుని సంఘములో నాటబడినవారు, నీరు పోయబడి మరియు ఎరువు వేయబడినప్పుడు దేవుని సంఘములో వర్ధిల్లుదురు, ఆయన సంఘములో వేరు పారబడినవారై ఫలములను ఇచ్చుదురు.

నిజమైన సమర్పణతో సంఘమునకు సేవచేయుచున్నవారు, కాపరికి సహాయము చేయుట చేత ఫలమును ఇచ్చువారు వర్ధిల్లుదురు. నేడు అనేకమంది సభ్యులకు ఈ విధమైన కోరిక లేదు. కొంతమంది ప్రజలు, సంఘములో బాప్తిస్మము తీసుకున్న తరువాత వారు రక్షింపబడ్డారనే నిర్ణయమునకు వచ్చి సంఘమును విడిచిపెట్టి, వారి యొక్క స్వంత సంస్థను ప్రారంభము చేయుదురు. ప్రభువు చేత అంగీకరించబడని కార్యక్రమములన్నిటి చేస్తు అన్ని విధములైన కష్టములలోనికి వెళ్లుదురు. తుదకు వారు చేయుచున్న కార్యక్రమములన్నిటిని విడిచిపెట్టే పరిస్థితిలోనికి వచ్చెదరు. తన సంఘములో దేవుని చేత నీకు ఇవ్వబడిన బాధ్యతలను, పనిని మరియు దర్శనమును ఎప్పుడైతే నమ్మకముగా పాటిస్తావో అప్పుడు నీవు వర్ధిల్లుదువు. కొంతమంది ఈ విధముగా ప్రశ్నించుదురు, నేను సంఘమునకు వెళ్లినట్లయితే, సమస్తము చక్కగా ఉంటాయా? అవును, సమస్తము చక్కగా ఉంటాయి. ఇది సాధారణ ప్రజలకు చెప్పబడినప్పుడు వారు దానిని అర్థము చేసుకొనలేని పరిస్థితిలో ఉన్నారు. నేను యౌవనుడనుగా ఉన్నప్పుడు, నా పాత కాపరి యొక్క చెప్పులను శుభ్రము చేయుచు అతనికి సహాయము చేయుచుంటిని. అది నా మర్మమైయుండెను. ఈ చిన్న సేవను నేను చేయుటవలన, ప్రభువు నాకు ఈ మహిమగల పరిచర్యలలోనికి తీసుకొనివచ్చాడు. మీరు సంఘములో నాటబడ్డారా? లేక మీరు అక్కడ కేవలము ఉంచబడ్డారా? నేడు అనేకులు స్థిరముగా నాటబడిన విశ్వాసులు కాదు, అయితే కేవలము దర్శించువారు మాత్రమే. నేలలో చక్కగా నాటబడిన మొక్క మాత్రమే ఫలములను ఇస్తుంది. అనేకుల జీవితములు ఫలములు లేని జీవితములు. మేము విశ్వాసులమని చెప్పుదురు గాని విజయవంతమైన వారు కారు. మీరు ఎంత ఎక్కువగా దేవుని సంఘములో పాలుపంపులు పొందుకుంటావో, నీవు అంత బలముగా సంఘములో నాటబడుదువు మరియు దేవుని సంఘములో ఎక్కువ ఫలములను ఇచ్చువారై యుంటారు అనగా దేవుడు నిన్ను వృద్ధిలోనికి తీసుకొనివచ్చేంతగా.

స్వతంత్రముగా పరిచర్యను చేయు వారికి కీర్తిశేషులైన మరియు ప్రఖ్యాతిగాంచిన పాస్టర్ జి. సుందరమ్ గారు ఈ విధముగా చెప్పేవారు. మీరు ఎక్కడైనా పరిచర్యను చేయగలరు మరియు మీరు కోరుకొనిన విధముగా పరిచర్యను చేయగలరు, అయితే మీరు మీ వస్త్రమునకు ఒక త్రాడు కట్టుకొని దాని ఒక కొనను వస్త్రమునకు మరియొక కొనను సంఘమునకు కట్టుకొనవలసిన వారైయున్నారు. మీరు మీ సంఘమునకు ప్రాధాన్యతను ఇవ్వవలసినవారైయున్నారు. మీరు ఆ సంఘము నుండే శక్తిని పొందుకుంటారు. లేకపోతే మీరు మీ ఆత్మ సంబంధమైన జీవితములలో అనాథలుగా ఉండిపోవుదురు. అతడు ఈ మాటలను ఒక సవాలుగా చెప్పాడు. ఇది ఎంతటి సత్యమో కదా!

మీ కొరకు ఈ వర్తమానమును వ్రాయుచున్న రచయితనైన నేను కూడ ఒక నాయకుడి క్రింద కార్యములు చేయుచున్నాను మరియు నేను ఆశీర్వదించబడ్డాను. దేవుడు అనేకులైన కాపరులతో కూడ కృపచేత నన్ను ఆశీర్వదించాడు. నేను నా సీనియర్లకు విధేయుడను. నేను సంతోషముగా ఉన్నాను. మీ స్థాయి ఏమిటి?

...... తరువాయి భాగము 8వ పేజిలో


నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Certificate in Theology : One year
Diploma in Theology : Two years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

| | | |
|---|---|---|
| 1. | ప్రార్థన కార్యక్రమము | : 24 గంటలు |
| 2. | బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు | : ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది |
| 3. | ప్రతిధ్వనించు పిలుపు | : మాస పత్రికలు |

ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్

| | | |
|---|---|---|
| 4. | నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( రెండు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్) | |
| 5. | వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు | : ఇంగ్లీషు మరియు తమిళము |
| 6. | సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్) | |
| 7. | శిక్షణ కార్యక్రమములు | |
| 8. | క్రూసేడులు | |
| 9. | సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట | |
| 10. | సువార్త ముద్రణా యంత్రము | : ప్రచురణలు |
| 11. | సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల | : గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల |
| 12. | సండేస్కూల్స్ | : ఆదివారము ఉదయము 8:30 నుండి సాయంకాలము 4 వరకు |
| 13. | తమిళ కార్యక్రమములు | : ఆదివారము ఉదయము 8 నుండి 10 వరకు |
| 14. | హిందీ కార్యక్రమములు | : ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 15. | తెలుగు కార్యక్రమము | : ఆదివారము సాయంకాలము 5 గంటలకు |
| 16. | ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము | : ఆదివారము సాయంకాలము 6 గంటలకు |
| 17. | పాస్టర్ల కౌన్సిలింగ్ | : ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 18. | స్త్రీల ప్రార్థన | : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు |
| 19. | వారపు మధ్యలో బైబిల్ అధ్యయనము | : బుధవారము సాయంకాలము 6:30 గంటలకు |
| 20. | పురుషుల ప్రార్థన | : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు |
| 21. | శిష్యత్వపు సమావేశము | : శనివారము సాయంకాలము 6 గంటలకు |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుంతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## నా బహిరంగ పరిచర్య

బహిరంగ ప్రదేశములలో చిన్న సువార్త కూటములు మరియు గృహములలో చిన్న సభలు నిర్వహించడము ద్వార తన సువార్తను ప్రకటించడానికి ప్రభువైన దేవుడు నాకు మంచి స్నేహితులను అనుగ్రహించాడు. డి. రిచర్డ్ థంబిరాజ్, విలియమ్, సెల్వరాజ్, బిజిలి శ్యామ్‌రాజ్, పి. చంద్రశేఖర్, శ్రీమతి. జె.వి. సెల్వన్ మొదలగువారు ఈ పరిచర్యలో నాకు సహాయము చేయుచుండిరి.

మా ప్రదేశమునకు సమీపమున ఉన్న నావలర్ నగర్‌గా పిలువబడిన స్థలములో బహిరంగ సభలను నేను నిర్వహించుచున్నప్పుడు, ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శక్తిచేత ప్రజలు తాకబడ్డారు మరియు దయ్యములు పట్టినవారు విడుదల పొందారు మరియు రోగులు స్వస్థపరచబడ్డారు. ఇట్లు ప్రభువు యొక్క అభిషేకము పనిచేయడము ప్రారంభమైనది.


ఆ ప్రదేశములోని ప్రజలు అనగా పేదవారు, ధనవంతులు, చదువుకున్నవారు మరియు చదువులేనివారు ప్రభువైన యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించారు. అనేక ఆశ్చర్యకార్యములు చోటుచేసుకున్నాయి. నేను నా సంగీత వాయిద్యమును ( అకార్డియన్) వాయించుచుంటిని, మరియు పాట పాడుచు పిల్లల కార్యక్రమములు అను మొదలగు వాటిని నిర్వహించుచుంటిని. ఇందుచేత దేవుడు ప్రభువైన యేసుక్రీస్తుయొక్క సేవకుడిగా నన్ను లేవనెత్తాడు. ప్రజలు నన్ను గౌరవించడము ప్రారంభము చేశారు మరియు నా ప్రార్థన కూటములలో కలుసుకొనడము ప్రారంభము చేశారు. ఏలయనగా వారి జీవితములలో నిజమైన సూచకక్రియలు మరియు మార్పులు చోటుచేసుకున్నాయి. నేను ఇతర సంఘముల అనగా రోమన్ క్యాథలిక్స్ మరియు ప్రొటెస్టెంట్ సంఘ సభ్యులను ఎప్పటికి నా సంఘ సభ్యులుగా అంగీకరించలేదు. దేవుడు యేసుక్రీస్తును అనుసరించి ఆయనను సేవించుటకు నూతన విశ్వాసులను నాకు అనుగ్రహించాడు. ఫెయిత్ ప్రేయర్ ట్రాక్ట్స్ లీగ్‌నకు సంబంధించిన రెవ. సమూయేల్ చేత అందించబడిన చిన్న పుస్తకములను మరియు సువార్త పత్రికలను పంచుటకు నేను నా స్నేహితులకు శిక్షణను ఇచ్చాను.



Rev. Samuel Daniel

అంతేకాకుండ నేను నా స్నేహితులకు పాట పాడుటకు, సాక్ష్యము చెప్పుటకు, ప్రకటించుటకు మరియు నూతన ఆత్మలను దర్శించుటకు కూడ శిక్షణ ఇచ్చాను. ఆ విధముగా నేను తీరికలేని జీవితమును జీవించుటకు ప్రారంభము చేశాను మరియు ఆత్మయందు వర్ధిల్లుటకు ఎక్కువగా ప్రార్థించుచుంటిని మరియు ఏ విధముచేతనైనను ప్రపంచములో దేశాలలో ఉన్న సువార్త వినని పలురకములైన ప్రజలను చేరుటకు దేవుడు నాకు ఇచ్చిన భారము విషయమై కూడ ప్రార్థించుచుంటిని. బలహీనులను సంపాదించుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధము చేతనైనను కొందరిని రక్షింప వలెనని అందరికి అన్ని విధముల వాడనైయున్నాను (1కొరింథీ...9 : 22).

1973వ సంవత్సరములో ఒకరోజు, నా శక్తి కొలది నేను చేయగలిగే అనే పేరు కలిగిన సువార్త కరపత్రమును మౌంట్ రోడ్ వద్ద ఉన్న ఇ.యల్.యస్ పుస్తక శాలయొద్ద, ఆ పుస్తక శాల మేనేజర్‌యైన జె.ఆర్. జెయుబాలన్ సహాయముతో పంచుతున్న సమయములో నేను దేవుని సేవకులలో ప్రాముఖ్యమైన ఒక సేవకుడైన డాక్టర్ అగస్టీన్ పీటర్స్‌ను కలిశాను. అనేక జనులతో నిండిన ఆ మార్గములో ఆయన తన చెయ్యిని నా తలమీద ఉంచి ప్రార్థించి ఈ విధముగా ప్రవచించాడు, ఇక్కడ బాలుడున్నాడు- సువార్తయొక్క గొప్ప పరిచర్య కొరకు నేను ఇతనిని నియమించుచున్నాను. నేను అతనిని పిలిచాను. నేను అతనికి అసాధారణమైన బహుమానములను ఇస్తాను, ఆరోగ్యమును, సంపదను మరియు ప్రపంచమంతటి నుండి ప్రజలను అనుగ్రహిస్తాను. అతడు నాకు నమ్మదగిన సేవకుడిగా ఉంటాడు మరియు నేను నా ఆశీర్వాదమును కుమ్మరించు ప్రియమైన కుమారుడై యుంటాడు.



Rev. Dr. Augustine Peters & Pr. S. Sam Selva Raj

కొన్ని దినములైన తరువాత, అతడు నన్ను నా స్నేహితుడైన సహోదరుడు. సి.యన్. రాజన్ (ఫోటోగ్రాఫర్) ద్వార పిలిచాడు మరియు సువార్తకు సేవకునిగా నన్ను అభిషేకించాడు. అతడు ప్రవచించిన విధముగానే అదే బలము, దర్శనము మరియు సామర్థ్యము ఇప్పటికి నా జీవితములో ఉన్నాయి. అతని ద్వార చెప్పబడిన మాటలన్నియు నెరవేర్చబడ్డాయి. దీనిని బట్టి నేను దేవునికి స్తుతులు చెల్లించుచున్నాను!

6వ పేజి తరువాయి భాగము

## 4. ప్రభువు యొక్క సంతోష దినము

నా విశ్రాంతిదినమున వ్యాపారము చేయకుండ నాకు ప్రతిష్ఠితమైన దినమని నీవు ఊరకుండినయెడల విశ్రాంతిదినము మనోహరమైనదనియు యెహోవాకు ప్రతిష్ఠితదినమనియు ఘనమైనదనియు అనుకొని దాని ఘనముగా ఆచరించినయెడల నీ కిష్టమైన పనులు చేయకయు వ్యాపారము చేయకయు లోకవార్తలు చెప్పుకొనకయు ఉండినయెడల నీవు యెహోవా యందు ఆనందించెదవు దేశముయొక్క ఉన్నతస్థలములమీద నేను నిన్నెక్కించెదను నీ తండ్రియైన యాకోబు స్వాస్థ్యమును నీ యనుభవములో ఉంచెదను యెహోవా సెలవిచ్చిన వాక్కు ఇదే (యెషయా 58 : 14).

మనమందరము ఉన్నత స్థానములను కోరుకొందుము. మన స్థితులలో అభివృద్ధిని కోరుకుంటాము. మనము దీనిని ఏ విధముగా పొందుకుంటాము? ప్రభువు దినమున, అనగా ఆదివార దినములలో భక్తిహీనుల ఆలోచన నుండి మనము బయటకు వచ్చి ప్రభువుకు సంతోషము కలిగించు విషయములను చేయవలెను. మిమ్ములను సంతోషపెట్టే పనులు మీరు చేయవద్దు మీ గురించియే మీరు మాట్లాడవద్దు, ప్రభువు యొక్క సంతోష దినము కాబట్టి ఆయనను సంతోషపెట్టు కార్యములు చేయుము. ఇది మంచిదినము, సంతోషించు దినము, ఉత్సవదినము, ప్రభువు దినము మరియు ఘనమైన దినముగా ఆ దినమును ఆలోచించుము. ఈ దినమున, టెలివిజన్‌లో ఎటువంటి కార్యక్రమములను చూడవద్దు- అయితే సంఘ కార్యక్రమములకు ప్రాధాన్యతను ఇమ్ము మరియు మీ సంఘ కార్యక్రమములకు హాజరుకావడము మీ బాధ్యత అని ఆలోచించుము. ఇతర దినములలో నీకు ఇష్టము వచ్చినట్లు జీవించాలని దీని అర్థము కాదు.

ఆదివారములలో, ఉదయకాలపు ఆరాధన తరువాత, మీరు మీ స్వంత లోకపు విషయములకొరకు సమయమును ప్రణాళిక చేసుకొని పనిచేసినట్లయితే, మీరు నిజమైన సంతోషమును మీ జీవితములో కలిగియుండలేరు. మీ జీవితములలో ఎటువంటి అభివృద్ధి అనేది ఉండదు. మీరు ఈ దినమును ప్రభువు కొరకు ప్రతి ష్ఠించాలి. మీ స్నేహితులను చూచుటకు లేక ఈ దినమున మీ స్వంత కార్యక్రమములకు హాజరగుటకు మిమ్ములను మీరు లోకమునకు అప్పగించుకొన్నట్లయితే జీవితములో అభివృద్ధిని పొందుకొనలేరు.

ప్రభువు దినమును సంతోష దినముగా మీరు పరిగణించినట్లయితే దానిని ప్రభువు కొరకు ప్రత్యేకముగా ఉంచుము, అప్పుడు మీరు సంతోషముగా ఉందురు. భూమిమీద మిమ్ములను ఉన్నత స్థలములమీద ప్రభువు కూర్చుండబెట్టును. మీ జీవితములో, ఆర్థిక లేక ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే లేక మీ ఆత్మ సంబంధమైన జీవితములో నిరాశ ఉన్నట్లయితే లేక ఇతరులు కలిగియున్నది మీ జీవితములో లేదని మీరు భావించుచున్నట్లయితే మరియు ప్రభువా ఎందుకు ఇది అని మీరు ప్రభువును అడిగినప్పుడు ఆయన ఇచ్చు సమాధానమిది. పరిశుద్ధాత్ముడు ఈ వర్తమానము ద్వారా మీతో స్పష్టముగా మాట్లాడుచున్నాడు. మీరు ఈ దినమును సంతోష దినముగా పరిగణించినట్లయితే, మీరు సంతోషముగా ఉంటారు మరియు ప్రభువు మిమ్ములను ఉన్నత స్థలములలో ఉంచుతాడు.

## 5. ద్రవ్య ఆశీర్వాదములు!

నా మందిరములో ఆహారముండునట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి, దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు (మలాకీ 3 : 10).

నేను నా ఆదాయములో ఒక భాగమును ఇచ్చినట్లయితే, నా ముందు మంచి దినములు వస్తాయా? కొంతమంది ఈ ప్రశ్నను కలిగియున్నారు. మీ ఆదాయములో పదియవభాగము దేవునికి సంబంధించినది. మీరు అప్పు తీసుకున్న దానిలో నుంచి పదియవభాగమును ఇవ్వకూడదు. అయితే మీరు సంపాదించుకొనిన దానిలో పదియవభాగము దేవునికి సంబంధించినది. మీ ఆదాయములో పదియవవంతును ఎక్కడ ఇస్తారు? మీ సంఘములోని నిధిలోనికి తీసుకొనిరండి. మీ దశమభాగములు సువార్త కొరకు కాదు లేక మాసపత్రిక పరిచర్య కొరకు కాదు లేక మిషనరీ పనికొరకు కాదు. కొన్ని ప్రదేశములలో సువార్త శిబిరములు నిర్వహించే పనికొరకు కాదు లేక సెమినార్లు నిర్వహించుట కొరకు కాదు. అయితే పూర్తిగా మీరు ఏ సంఘములో సభ్యులుగా ఉన్నారో అక్కడికి సంపూర్ణముగా చెందవలసినదై యున్నది. సంఘము ఆ ధనమును పరిచర్య పనికొరకు ఉపయోగించాలి మరియు అది పేద మరియు అక్కఱగలవారికొరకు మరియు దేవుని పరిచర్యలోని ఇతరమైనవాటికి ఉపయోగించబడాలి.

దేవుని ధనమును ఆయన పనికొరకు మాత్రమే ఖర్చు పెట్టు సంఘమును కనుగొని మీరు అందులో సభ్యులుగా ఉండుట అనేది చాలా ప్రాముఖ్యము. బైబిల్ సెలవిచ్చునదేమనగా మీ ఆదాయములోని పదియవ భాగమును దేవుని మందిరపు నిధిలోనికి తీసుకొనిరమ్ము. విశ్వాసులు ఈ ధనమును ఉపయోగించు అధికారమును ఎంతమాత్రమును కలిగియుండలేదు. ఈ దశమభాగములను ముట్టుకొని అక్కడ ఇక్కడ ప్రజలకు ఇచ్చుటకు విశ్వాసులకు ఎంతమాత్రమును అధికారము లేదు.

మీ దశమభాగమును మీ సంఘములోని నిధిలోనికి తీసుకొనిరమ్ము. దీనిచేసి మీరు నన్ను శోధించండి నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించె దనని చెప్పుచున్నాడు, దేవుని మాటలలో నుండి మనము ఒక్క మాటను కూడ మార్చకూడదు. నా ఆదాయములోనుండి పదియవభాగమును ఇచ్చి ఆశీర్వదించబడిన వ్యక్తిని నేను. కొన్నిసార్లు, మనకు తక్కువ ఆదాయము వచ్చినప్పుడు, మనము దశమభాగము ఇస్తాము. అయితే మన ఆదాయము పెరిగినప్పుడు, దశమభాగము ఇవ్వడానికి కష్టపడతాము. మీ ఆదాయము 100 రూపాయలు ఉన్నప్పుడు, మీరు 10 రూపాయలను దశమభాగముగా ఇస్తారు, 1,000 రూపాయలు ఉన్నప్పుడు మీరు 100 రూపాయలు ఇస్తారు. అయితే మీ ఆదాయము 10,000 రూపాయలు ఉన్నప్పుడు, 1,000 రూపాయలను

## ప్రత్యేక ప్రకటన

మేము గౌరవముగా పనిచేయు ప్రతినిధుల అవసరతను కలిగియున్నాము.

సిన్హల, నేపాలి, ఉర్దు మరియు ఆఫ్రికన్స్ భాషలలో ముద్రించబడిన ప్రతిధ్వనించు పులుపు యొక్క మాసపత్రికను చదువువారు గణనీయ ముగా తగ్గుచున్నట్లుగా మేము ఆలస్యముగా కనుగొన్నాము. మా స్నేహితులను మేము పోగొట్టు కోవడము మరియు వారు వారి స్థలములను ఒకచోట నుండి మరియొక చోటికి మార్చడము అను కారణములచేత ఈ పరిస్థితి చోటుచేసికొని ఉండవచ్చునని మేము భావించుచున్నాము. మేము అనేకమంది చదువరులను కలిగి యుండుటకు మార్గములను మరియు సాధనములను గురించి ఆలోచించుచున్నాము.

మా ప్రయత్నములో భాగముగా, మేము నేపాలి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్లు అను మొదలగు చదువరులనుండి గౌరవముగా పనిచేయు ప్రతినిధులకొరకు అభ్యర్థించుచున్నాము. ఈ ప్రతినిధులను క్రింది పనులకొరకు అవసరతగా కలిగియున్నాము.

1. వారి స్వంత భాషలో మాసపత్రికను చదివే చదువరుల సంఖ్యను విస్తరింప జేయుట కొరకు
2. వారి స్వంత దేశములలో మరియు ప్రాంతములలో ఎక్కువ ప్రతులను ముద్రించి వాటిని చదువరులకు అందించు పనికి అనేకులు ముందుకు వచ్చుటకు
3. ప్రతులను తీసుకొని వాటిని కుటుంబములకు మరియు స్నేహితులకు పంచుట కొరకు నూతన వ్యక్తులచిరునామాలు మాకు కావలయును. ఈ పనిని చేయుటకు కొంతమంది గౌరవముగా పనిచేయువారిని లేవనెత్తుటలో మాకు సహాయము చేయుటకు.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

దశమభాగముగా ఇచ్చుటకు కష్టపడుదురు. ప్రభువు మనలను అధికముగా ఆశీర్వ దించుచున్నప్పుడు, దశమభాగ మును ఇచ్చు విషయములో మనము నమ్మకముగా ఉన్నట్లయితే ప్రభువు మనలను విస్తార ముగా ఆశీర్వదించును. మీరు మీ సంఘమునకు దశమభాగము ఇచ్చిన ప్పుడు, ప్రభువు ఆకాశపువాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలను కుమ్మరించును. ఇది గొప్ప మర్మమై యున్నది. అనేకులు దీనిని ఎరుగనివారై యున్నారు. మీరు దీనిని చేసి ఏమి సంభవిస్తుందో అని చూడుము. విజయము మీది!

*************

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th FEBRUARY , 2023
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**